మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ఐడీఓసీ ప్రజావాణి మందిరంలో స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో స్వచ్ఛ గురుకుల పోస్టర్ ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల6వ తేదీ నుండి 12వ తేదీ వరకు జిల్లాలోఉన్న ఆరు ఎస్సీ గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. సెప్టెంబర్ 6వ తేదీన భవనాలు, పడక గదులను శుభ్రం చేయడం, 7వ తేదీన టాయిలెట్స్, నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, పారిశుద్ధ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, 8వ తేదీన పాఠశాల వంటగది, డైనింగ్ ఏరియా పరిసరాలను పరిశుభ్రం చేయడం, 9వ తేదీన గురుకుల పాఠశాలల పరిసరాలలో మొక్కలతో సుందరీకరించడం, 10వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 12వ తేదీన వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గురుకుల వసతి గృహాలను తనిఖీ చేసి, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించాలని, వర్షాకాలం నేపథ్యంలో జాగ్రత్తలు పాటించేలా అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. వసతిగృహాల ప్రాంతాలలో యాంటీ లార్వా ఉపయోగించాలని డిఎంహెచ్ఓ కు ఆదేశించారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ గురుకుల పోస్టర్ ను విడుదల చేస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

## ఉచిత చేపపిల్లల పంపిణితో పెరిగిన మత్స్య సంపద

- దేశంలో ఎక్కడా లేనివిధంగా చేప పిల్లల పంపిణీ
- కుల వృత్తులు అంతరించి పోకుండా కాపాడుతున్న సిఎం కెసిఆర్
- మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక పథకాలు
- దళారులను నమ్మి మోసపోవద్దని మత్స్యకారులకు సూచన
- ధర్మాపూర్ కొత్త చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు5 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ఉచిత చేపపిల్లల పంపిణీ చేస్తున్నామని ఈ కార్యక్రమం వల్ల తెలంగాణలో మత్స్య సంపద భారీగా పెరిగిందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కుల వృత్తులు అంతరించిపోకుండా వాటిని కాపాడడమే కాకుండా ఆ వృత్తుల ద్వారా జీవన ప్రమాణాలు పెరిగేలా సీఎం కెసిఆర్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదని మంత్రి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం, ధర్మాపూర్‌లోని కొత్త చెరువులో ఉచిత చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెరువులపై పూర్తి హక్కులు మత్స్యకారులవేనని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం పూర్తి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోందన్నారు. అందుకే మత్స్యకారులు దళారులకు చెరువులు అప్పగించి నష్టపోవద్దని సూచించారు. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. చేప పిల్లల విడుదల, పర్యవేక్షణ బాధ్యత మత్స్యకారులపైనే ఉందని మంత్రి పేర్కొన్నారు. చేప పిల్లల కౌంటింగ్, నాణ్యత కూడా గమనించాలని, ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుపోవాలని ఆయన మత్స్యకారులకు సూచించారు. రాష్ట్రంలో కుల వృత్తులు అంతరించిపోకుండా కాపాడేందుకు సీఎం కెసిఆర్ సబ్సిడిపై అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడిపై అందజేస్తున్నారని వివరించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఈ ఏడాది జిల్లాలో ఉన్న 1086 చెరువులలో రూ. 114.53 లక్షల నిధులతో 190.16 లక్షల చేప పిల్లలను వదులుతున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంఛార్జి సత్యనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి డా.రాధరోహిణి, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, జడ్పీటిసి వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి రవిందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అనిత, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ధర్మాపూర్ అధ్యక్షులు తిరుపతయ్య, మత్స్యశాఖ సిబ్బంది,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ధర్మాపూర్‌లోని కొత్త చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పేద కుటుంబాలకు సర్కార్ ఆసరా..

### ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, సెప్టెంబరు 05, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పథకంతో పేదల ఆత్మగౌరవాన్ని పెంచారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్‌హాల్ కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన మున్సిపల్ ఆసరా పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేతుల మీదుగా పింఛన్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. వృద్ధులకు, వితంతవులకు, వికలాంగులకు, ఒంటరి మహిళ, నేతన్న, బోదకాల, డయాలసిస్ బాధితులకు ఆసరా పథకాన్ని అమలు చేస్తూ గొప్ప మానవత వాదిగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ఆర్థిక భారం పడిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటలకు కట్టుబడి 57 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఫించన్లు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం మాట్లాడుతూ ఆసరా ఫించన్లు ఎంతో మందికి కొండంత భరోసానిస్తున్నాయని, వృద్ధులు, ఒంటరి మహిళలు, కార్మికులకు ఆసరా పింఛన్లు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. సీఎం కేసీఆర్ ఆపదలో ఉన్న వారికి ఆసరా ఫించన్లు ఇస్తూ ఆదుకుంటున్నారని, ప్రతి ఒక్కరుకు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా తెలంగాణలో సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూస్తుందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌యేనని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహేద్, మాజీ ఛైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జాకీర్ అహ్మెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, గోపిరెడ్డి లక్ష్మి, తలసాని సౌజన్య, బాలునాయక్, రవీందర్, గోరటి శ్రీనివాసులు, రజియాబేగం, షాహీనాబేగం, కుడుముల చైతన్య రెడ్డి, ఏజాస్, నాయకులు విజయ్‌గౌడ్, కుడుముల మనోహర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

## గణపతి పూజలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, సెప్టెంబరు 05, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి సర్పంచ్ అంజ్యానాయక్‌తో కలిసి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం మన సంప్రదాయమన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే భక్తి శ్రద్ధలతో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీను, తారాసింగ్, శంకర్, లక్ష్మీపతి, రమేష్, విజయ్, బాలు, లచ్చు, సంతోష్, రవి, సుభాష్, రాజు, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

## ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** జిల్లా సమావేశమందిరంలో ఈ నెల 15న జరిగే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆరు మాసాలకోసం నులి పురుగుల మాత్రలు వాడవచ్చని తెలిపారు. నులి పురుగుల వల్ల శరీర ఎదుగులద తగ్గిపోతుందని దాని నివారుణకు 2 సంవత్సరాల గల వారు 6 ఆల్బెండజోల మాత్రలు 2 నుండి 3 వయసు వారు 1 ట్యాబ్లెట్, 14 నుండి 19 ఏళ్ల వయసు వారు ట్యాబ్లెట్ నమిలి మంగడానికి సూచనలు రూపొందించారని తెలిపారు. ఐసిడిఎస్ పరిధిలో డిఈఓ ఇంటర్ విద్య , ఐటిఐ, మైనార్టీ గురుకులాలు ఎస్సీ, బిసి గురుకులాలలో, ఆసుపత్రులు, ప్రవేట్ పాఠశాల, ఎన్జిఓల ఆధ్వర్యంలో నులిపురుగుల దినోత్సవం గురించి అవగాహన కల్పించి సెప్టెంబర్ 15న ఒకే రోజు ఆల్బెండజోల మాత్రలు వేసుకునేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా పిహెచ్సిలు, సిహెచ్చిల ఆ పరిధిలో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు ఆధ్వర్యంలో ఆల్బెండజోళలు, మాత్రలు పంపిణి చేస్తారని తెలిపారు. ఆర్డీఓరాములు, డిఎంహెచ్ఎ చందూనాయక్, డిఓ సిరాజుద్దీన్, అన్ని శాఖల అధికారులు, ప్రవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్ల ఎన్జిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

- దసరా నుండి అర్హులైన అందరికి డబుల్ బెడ్‌రూంలు
- పార్టీలు ముఖ్యం కాదు ప్రజా సేవ ముఖ్యం
- నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న నేతలను నిలదీయండి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ అభివృద్ధిలో కుంటుపడుతూ వచ్చిందని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో టీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో 29రాష్ట్రలల్లో లేని ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అభివృద్ధిపతంలో ముందుకు దూసుకుపోతుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలెం బాలాజీ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆసరా పెన్షన్స్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంఫిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ కరోన మహమారి కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడంతో ఆసరా పెన్షన్ల మంజూరు ఆలస్యం అయిందని ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ కుదుటపడిన కారణంగా అర్హులైన అందరికి ఆసర పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీలు ముఖ్యంకాదని ప్రజాసేవయే ముఖ్యమని ఎవ్వరు మంచి పనులు చేసిన వారికి గుర్తించుకోవడం ముఖ్యమని అన్నారు. గత పాలనలో ఎందరో ముఖ్యమంత్రులు మారిన ఎవ్వరిని ప్రజలు గుర్తించుకోలేదని కేవలం ఎన్‌టీఆర్ మరియు వైఎస్ఆర్‌లను మాత్రమే గుర్తించుకున్నారని ఆ తర్వాత మన ముఖ్యమంత్రి చేసిన మంచి పనులే ఆయనను ప్రజలల్లో గుర్తించుకోనే విధంగా ఉన్నారని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయనటువంటి సంక్షేమ పథకాలు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ఆసరా పెన్షన్స్, కళ్యాణలక్ష్మి, 24గంటల కరెంటు, రైతు భీమ, రైతు బంధు వంటి అనేక పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన వాగ్ధనాలను తూచతప్పకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఒక డబల్ బెడ్‌రూం విషయంలో ఆసల్యం అయిందని దసరా నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్‌బెడ్‌రూం ఇండ్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే వెనకబడిన జిల్లా కావడంతో ఈ ప్రాంత ప్రజలకు మేరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో కేసిఆర్‌ను ఒప్పించి మేడికల్ కళాశాలను తీసుకువచ్చి మూడు నెలలలోనే పూర్తి చేసి 150మంది విద్యార్థులతో కళాశాలను ప్రారంబించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కళాశాల పూర్తియేదాక నిద్రపోయిన నాగం జనార్ధన్‌రెడ్డి కళాశాల ప్రారంభిస్తే తమకు పుట్టగతులు ఉండవనే కుట్రతో ఇతర పార్టీలను ఏకం చేసుకొని ధర్నాలకు పూనుకున్నాడని విమర్శించారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఇంజనీరింగ్ కళాశాల వస్తే అమ్ముకొని పేద విద్యార్థులకు ఉన్నత విద్య దక్కకుండ చేసిన నీచమైన చరిత్ర నాగంకు ఉందని విమర్శించారు. నియోజవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న నాయకులకు ప్రజలే బుద్ధిచెప్పాలని అన్నారు. అనంతరం మండల పరిదిలోని పాలెం,నంద్దివడ్డెమాన్, వట్టెం,బిజ్నాపల్లి సమావేశాలల్లో ఆయా గ్రామాలకు చెందిన 2051పెన్షన్ లబ్దిదారులకు,94కళ్యాణలక్ష్మి చెక్కువలను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి ఛైర్మన్ కుర్మయ్య, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్‌ఛైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, రైతు సమన్వయసమితి మండల అధ్యాక్షులు మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గోవిందు లావణ్యానాగరాజు, అమృత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,వంగ సుదర్శన్‌గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.


లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**గ్రామపంచాయితి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి**

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం గ్రామపంచాయితీ కార్మికుల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలు సంస్థలు కార్పోరేషన్లలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔర్సోర్సింగ్ మరియు మిగతా శాఖలల్లో ఉన్నటువంటి వారికి వేతనాలు పెంచుతూ ప్రభఉత్వం జీవో నెంబర్ 64 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి గ్రామపంచాయితీలో పనిచేస్తున్న సిబ్బంది కూడా వేతనాలు 21000వేలకు అమలు చేయాని ప్రభుత్వాన్ని కోరారు. జీఓ నెంబర్ 51 సవరించి మల్టిపర్పస్ వర్కర్ విదానాన్ని రద్దు చేయాలని అన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని 8గంటల పని దినాన్ని అమలు చేయాలని, ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలని అన్నారు. జిల్లా నాయకులు జిల్లేల రామకృష్ణ, వెల్గొండ రాములు, మండడి అమరేందర్,స్వామిరెడ్డి,శ్రీశైలం, సాయిలు,మషన్న, రామేశ్వరమ్మ, అంజనమ్మ, బంగారమ్మతోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు తక్షణం స్పందించాలి - కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా స్వీరించిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. ప్రత్యేకంగా రెవెన్యూ సమావేశ మందిరం ముందు వరుసలో నిలబడి ఉన్న వికలాంగులు, వృద్ధుల వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి వారి ఫిర్యాదులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మొక్కల సంరక్షణతో పాటు, నాటిన మొక్కలన్నింటికి తప్పనిసరిగా నూటికి నూరుశాతం జియో ట్యాగింగ్ చేయాలని, అలాగే మొక్కలకు ఎరువు వేయాలని ఆదేశించారు. జియో ట్యాగింగ్ చేయని మొక్కలను గుర్తించి తక్షణమే జియో ట్యాగింగ్ చేసేలా చర్యలు చేపట్టాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. గణేష్ నిమజ్జనంలో భాగంగా ప్రజలు మహబూబ్‌నగర్ చుట్టుపక్కల చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని, గణేష్ నిమజ్జనాన్ని బీచుపల్లి కృష్ణానదిలో నిర్వహిస్తున్నందున పెద్ద విగ్రహాలతో పాటు, చిన్న చిన్న విగ్రహాలను కూడా బైపాస్ రహదారిలో ఏర్పాటు చేసిన వాహనాల్లో అందజేయాలని ఆయన కోరారు. ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీలో ప్రభుత్వ నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. సోమవారం 112 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, ఇందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధితమైనవి తదితరాలు ఎకు ్కవగా ఉన్నాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీఓ అనిల్‌కుమార్, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి శూన్యం

### జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి

**బాలానగర్, సెప్టెంబరు5 ప్రభాతవార్త :** గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలు అవకాశం కల్పించారని, యాభై ఏళ్లలో చేయని అభివృద్ధిని నేడు అవకాశం కల్పిస్తూ చేయగలరేమో ప్రజలు ఆలోచన చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం బాలానగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దశల వారిగా పింఛన్ రాని వారికి సైతం పింఛన్ అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 200ల పింఛన్ ఉండేదని నేడు కెసిఆర్ ప్రభుత్వం రూ. 2016లకు పెంచిందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో ముసలివారికి గౌరవ మర్యాదలు పెరిగాయని ప్రేమానురాగాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటిస్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని అర్హత ఉన్న వారికి మూడు లక్షల రూపాయల స్కీమ్‌ను కూడా త్వరలో సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వం త్వరలో ప్రారంభిస్తారని తెలిసి కాంగ్రెస్‌పార్టీ నాయకులు 12వ తేదీ నుంచి జడ్చర్ల నియోజకవర్గంలో నిరసన దీక్షకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. కరోనా కారణంగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను త్వరలో మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి బిటి రోడ్లు వేస్తున్నామని, జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న 200ల తండాలకు 200 ట్యాంకులు నిర్మించామని అన్నారు. ప్రజలు గుడ్డిగా ఓటు వేయకూడదని అప్పుడే రాజకీయ పార్టీల నాయకులకు తెలివి వస్తుందని సూచించారు. పనిచేసే ప్రభుత్వానికి పార్టీలకతీతంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాలాగన్ మండలానికి సంబంధించి నేడు 134 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్నామని, అలాగే కొత్తగా 84 మంది లబ్దిదారులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయించాలని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు ఏం పని ఉండదు కాబట్టే ఏదో ఒక కార్యక్రమాన్ని ముందు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీల నాయకులు ప్రజల వద్దకు వస్తుంటారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేషన్ దుకాణంలో ప్రధానమంత్రి ఫొటో లేకపోవడంపై కలెక్టర్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని, అసలు ప్రధానమంత్రి ఫొటో గతంలో ఎప్పుడైనా పెట్టారా అని ప్రశ్నించారు. గతంలో బిజెపి పార్టీ ఉంటే తనకు కూడా గౌరవం ఉండేదని కాని ఇప్పుడు పరిస్థితులు మారాయని, పార్టీ సిద్ధాంతాలు ఏమి పాటించడం లేదని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు. మంచిగా పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తుంచుకునే బాధ్యత ప్రజలదని ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని ముగించారు. అంతకు ముందు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.


కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**చిన్నరేవల్లినా... చిన్నలేవల్లేనా..!**

**-సభలో పలుమార్లు నవ్వులు పూయించిన ఎమ్మెల్యే**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాలానగర్ మండలం చిన్నరేవల్లి గ్రామం నుంచి బాలానగర్ మండల కేంద్రానికి పాదయాత్ర చేశారు. పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నరేవల్లి గ్రామాన్ని చిన్న లేవల్లిగా పలికారు. దీంతో ఆ సందర్భాన్ని గుర్తు చేస్తూ సోమవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనదైన శైలిలో ఆ ఏంటయా అది చిన్నరేవల్లినా చిన్నలేవల్లె నా అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న వారంతా నవ్వులు పూయించారు. ఈ కార్యక్రమంలో టిజిసిసి ఛైర్మన్ వాల్యానాయక్, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎంపిపి కమల, జడ్పీటిసి కళ్యాణి, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి, వైస్ ఎంపిపి వెంకటాచారి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణ్ నాయక్, లింగునాయక్, బాలునాయక్, గుడిసెల యాదయ్య, బోడజానంపేట బాలయ్య, సుప్రప్రకాష్, గోపినాయక్, నరెందర్ నాయక్, మంజునాయక్, బిచ్చు నాయక్, పెంటయ్య, తెప్పమని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ తెలంగాణ వైఎస్సార్ తెలంగాణ పార్టీతోనే సాధ్యం

### ప్రజా ప్రస్థాన యాత్రలో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**కల్వకుర్తి, సెప్టెంబరు 05, ప్రభాతవార్త:** మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో నెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని హామీలను విస్మరించి అన్ని వర్గాలకు మోసం చేస్తున్నారని, మాటల గారడిచే మభ్య పెట్టే కేసీఆర్‌కు ఓటు అనే వజ్రాయుధంతో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్ర కల్వకుర్తి పట్టణానికి చేరుకోగా కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ...8ఏళ్లుగా కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం ఏం చేశాడో చెప్పాలని ఆమె ప్రశ్నించారు కల్వకుర్తి ప్రజలు మహానేతకు మరణం లేదని నిరూపించారని, పాలమూరు జిల్లా ఒకప్పుడు వలసల జిల్లాగా ఉండేదని, ఆ వలసలు ఆగాలని వైఎస్సార్ నీటి ప్రాజెక్టులు పెట్టించి 70వేల ఎకరాలకు నీళ్లు పారించిన ఘనత వైఎస్ఆర్‌దేనని ఆమె కొనియాడారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టులపై 8ఏళ్లుగా అంత కమిషన్ల పాలన చేపడుతున్నారే తప్ప ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజలకు సాగునీరు అందించిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. కేసీఆర్ జన్మకు ఒక మాట కూడా నిలబెట్టుకోలేదని, మద్యంతో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందిందని, గుడులు, బడులకన్న మద్యం షాపులు ఎక్కువయ్యాయని, రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. వైఎస్సార్ హాయంలో రైతులకు 30వేల లబ్ధి పథకాలు ఉండేవని, అన్ని బంద్ పెట్టి సీఎం కేసీఆర్‌కు ఎకరాకు రూ.5వేలు ఇస్తే రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీలు కట్టడానికి కూడా సరిపోవడం లేదని ఆమె పేర్కొన్నారు. బ్యాంక్‌ల వద్ద రైతులను డీ ఫాల్టర్లుగా మిగిల్చారన్నారు. కేసీఆర్ దిక్కుమాలిన పాలనలో రైతు 60 ఏళ్ల లోపు చనిపోవాలట, 60 ఏళ్లు దాటితే రైతు భీమా వర్తించదట..కౌలు రైతు రైతే కాదని అని వ్యంగ్యంగా మాట్లాడారు. నమ్మి కేసీఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్రంపై పెద్ద అప్పు మోపారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఇప్పటి వరకు ఇచ్చింది కేవలం 17వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ విడు దల చేశారని, నిరుద్యోగుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటమాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. ఉద్యమకారుడు కదా అని రెండు సార్లు అవకాశం ఇస్తే కేసీఆర్ చేయని వర్గం లేదని, తెలంగాణలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని, ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ఆమె ప్రశ్నించారు. వైఎస్సార్ మాట ఇచ్చాడంటే చివరికి ప్రాణం సైతం ఇచ్చాడు కానీ మాట తప్పలేదని, వైఎస్సార్ ఆశయ సాధన కోసం, ఆయన సంక్షేమ పథకాలను కొనసాగించడానికే వైఎస్సార్ తెలంగాణ పార్టీ స్థాపితమైందని, ఆశీర్వదిస్తే వైఎస్ పథకాలను రాష్ట్రంలో తిరిగి తీసుకొస్తానని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ పెట్టానని, ప్రజలు ఆదరిస్తే అన్ని వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా వైఎస్ఆర్ సుపరిపాలన అందిస్తూ సంక్షేమ తెలంగాణ తీసుకొని వచ్చే సత్తా కేవలం వైఎస్సార్‌సీపీ తెలంగాణ పార్టీకే ఉందన్నారు. కల్వకుర్తి పట్టణంలో షర్మిల బహిరంగ సభ కొనసాగుతుండగా భారీ వర్షం కురుస్తున్న వైఎస్ అభిమానులు మాత్రం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా షర్మిల బహిరంగ సభకు మద ్ధతు తెలిపారు.కార్యక్రమంలో పాలమూరు జిల్లా పరిశీలకులు శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి కోఆర్డినేటర్ చీమర్ల అర్జున్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు నరసింహగౌడ్,పాదయాత్ర పరిశీలకులు చొక్కాల రాము, రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు నీలం రమేష్, కల్వకుర్తి మండల అధ్యక్షులు పుట్టా శేఖర్, తలకొండపల్లి మండల అధ్యక్షులు తిరుపతి, ఆమనగల్లు మండల అధ్యక్షులు రహీం, నాయకులు జహంగీర్, సంజీవ్,మధు, సూరి, సాయి, నితీష్ తదితరులు ఉన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం


వర్షంలో సైతం ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల

## మత్స్యకారుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తాం

### - ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** చేపల వృత్తే జీవనంగా బ్రతుకుతున్న మత్స్యకారుల అభ్యున్నతి కోసం ఆహర్నిషలు టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెంటోని చెరువులో సోమవారం మత్స్యకార సహకార సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 2 లక్షల చేప విత్తనాలను చెరువులో విడిచి మాట్లాడారు. గ్రామాల్లో చేపల వేటే ఆధారంగా జీవిస్తున్న మత్స్యకారులకు సీఎం కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను మార్కెట్ చేసుకునేందుకు అవసరమైన వాహనాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుర్మయ్య,ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, సర్పంచులు శేఖర్‌రెడ్డి,వంగ సుదర్శన్‌గౌడ్, పాలెం సర్పంచ్ లావణ్య నాగరాజు, లింగసానిపల్లి సర్పంచ్, కొట్టాల్‌గడ్డ సర్పంచ్, లింగసానిపల్లి ఎంపిటీసి సోములమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పాలెం పెంటోని చెరువులో చేపలను వదులుతున్న ఎమ్మెల్యే మర్రి

## ఆసరా పెన్షన్‌తో పేదోళ్లకు ఆనందం : జడ్పీటిసి

**మూసపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని అచయపల్లిలో సోమవారం మండల జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి కళావతి కొండల్, పార్టీ అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్, రామ సర్పంచ్ సమక్షంలో ఆసరా పెన్షన్ లబ్ధిదారులు 19 మందికి పంపిణీ చేశారు. జడ్పీటిసి, గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి పేదోడికి ఆసరా పెన్షన్ ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. పెన్షన్ రానివాళ్లు ఎవరైనా ఉంటే అధైర్యపడకుండా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పదిలక్షల పెన్షన్లు ఇచ్చే చర్యలు చేపడుతుందని అర్హులైన ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పెన్షన్ అందజేయడం, కొత్త గ్రామమైన మన చిన్నగ్రామ పంచాయతీకి ఒకేసారి 19 పింఛన్లు రావడం మన అదృష్టం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కొత్త గ్రామ పంచాయతీగా మన గ్రామం ఏర్పడి మనగ్రామం అనేక రకాల మార్పులతో ముందుకు వస్తుందని అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మద్దతుగా ఉండి కెసిఆర్ వైపు అడుగులు వేద్దామని గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలను కోరారు.



ఆసరా పెన్షన్ ధృవపత్రాలు అందజేస్తున్న దృశ్యం

## విఆర్‌ఎల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

**దేవరకద్ర, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలంటూ విఆర్‌ఎ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు దాదాపు ఇప్పటివరకు 43వ రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి వారి స్వగృహంలో విఆర్‌ఎల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. విఆర్‌ఎలు ఎమ్మెల్యేతో మాట్లాడి వారి సమస్యలు, డిమాండ్లపై ఎమ్మెల్యేకు వివరించారు. పేస్కేల్ జిఓ, వారసత్వ ఉద్యోగాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు వంటి హామీలు అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా జిఓను విడుదల చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే ఆల సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం విఆర్‌ఎలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆలకు వినతి పత్రం సమర్పిస్తున్న విఆర్‌ఎలు

## మదర్ థెరిస్సా జాతీయ అవార్డు పొందిన మల్లెపోగు శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, టీచర్స్‌డే సందర్భంగా మదర్ థెరిస్సా 112వ జయంతి సందర్భంగా సోమవారం మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ టౌన్‌హాలులో జిసిఎస్ వల్లూరి నేషనల్ ఫౌండేషన్ కృషి, సేవలు చేసినందుకు వారికి మదర్ థెరిస్సా జాతీయ అవార్డులు, విద్యారం గంలో విశేష కృషి సేవలు చేసిన వారికి సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సంఘ సేవలో విశేష కృషి, సేవలు చేసిన ఎమ్మార్పీఎస్ - టిఎస్ రాష్ట్ర వర్ కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్‌కు మదర్ థెరిస్సా జాతీయ అవార్డును నేషనల్ ఎన్‌జిఓస్ ఫెడరేషన్ కో ఆర్డినేటర్, రాష్ట్ర టిఆర్‌ఎస్ నాయకులు తీగల సత్యాగౌడ్, రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు గోపి, సిజిఎస్ సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు, అవార్డు గ్రహీతలు వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.



అవార్డు అందుకుంటున్న మల్లెపోగు శ్రీనివాస్

## తడి,పొడి వ్యవసాయంపై అవగాహన

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని సిద్దాపూర్ గ్రామరైతు వేదికలో మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో అగ్రికాపిట ఇన్నోటెక్ ద్వారా తడి,పొడి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి,పొడి వ్యవసాయం అనేది చాలా పురాతనమైనదని, వరి నీటి పంట కానేకాదు, ఆరు తడుల ద్వారా వరిని పండించినట్లయితే దిగుబడి ఎక్కువగా వచ్చి చీడ,పీడల నివారణ దాంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని తెలిపారు. అంతేకాక రైతులు గోఆధారిత సాంప్రదాయ, పంట మార్పిడి వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాతృభూమి సంస్థ అధ్యక్షులు రమాకాంత్ మాట్లాడుతూ అగ్రికాపిట ద్వారా తడి,పొడి వ్యవసాయంతో వరి పండించే రైతులు ప్లాస్టిక్ పైపు పద్దతిని ఉపయోగించు కోవాలని, రైతులందరు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిద్దాపూర్ ఏఈఓ, గ్రామ రైతులు తిరుపతిరెడ్డి, లక్మయ్య, ప్రశాంత్, మాతృభూమి వ్యవసాయ కార్యకర్త లింగం పాల్గొన్నారు.



తడి,పొడి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## మహ్మదాపూర్ పాఠశాలలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో వైద్య-శిబిరం

**పానగల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహ్మదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య పరీక్షలు చేపట్టారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు చేపట్టడం జరిగిందని డా.హరీష్ తెలిపారు. కంటి, గుండెకు సంబందించిన పరీక్షలు చేపట్టడం జరిగిందని ఆరోగ్య సమస్య ఉన్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్‌బిఎస్‌కె ద్వారా హైదరాబాద్ కు పంపి మంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్‌బిఎస్‌కె ద్వారా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు శ్రీరాములు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హరీష్

## శ్రీ సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల, సెప్టెంబర్, 5 ప్రభాతవార్త:** ఈ రోజు గద్వాల నియోజవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గారు భాత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురుస్కరించుకొని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారిని పూలమాల వేసి ఘనంగా వివాళులు ఆర్పించారు జరిగినది. పాఠశాల చిన్నారులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పాఠశాల ఆవరణంలో 1988-1989 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగినది. రిటైర్డు ప్రాదానోపాద్యయదులకు ఎమ్యెలేయ గారు వాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు.అదేవిధంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యే గారికి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... గరుబ్రహ్మ గరువిష్ణు గురదేవో మహేశ్వర గుర సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గరవే నమ: గురువులందరు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి నాగరికత నేర్పించి మన జీవితానికి అర్థం తెలిపి మనకు విలువలను పెంచి మన జీవితంలో మానవత్వతం వెలుగులు నింపే వారు గురువు శ్రీ సర్వేపల్లి డాక్టర్ రాధాకృష్ణ గారి 1888 సెప్టెంబర్ 5వ తేది నాడు జయంతి అంటే ఉపాధ్యాచ దినోత్సవ రోజు జరుపుకుంటున్న సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప వేదాంతి గా మద్రాసులోని విద్యాభ్యాస్యం పూర్తి చేశారు. 1918 నుండి 1921 వరకు మైజూరు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేశారు. బెనారస్ హిందు విశ్వవిద్యాలయంలో వైశ్యవైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. 1948 విశ్వవిద్యాలయ విద్యా కమిషనర్ గా భారత ప్రభుత్వం నియామకంబడ్డారు. ఉపాధ్యాయులుగా ఆయన ఎంతో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ నడడిక విద్య నేర్పించడం. ప్రతి ఒక్కరు ఊరుని మనబడి మర్చిపోరాదు మనం చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని గొప్ప ఆలోచనతో ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు నేడు చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానిన ఏర్పాటు చేపి ప్రతి ఒక్కరు సర్వసతి దేవిని పూజించి జ్ఞానం సంపాదించుకొని వీరికి ఇప్పుడు పూర్వ విద్యార్థులకు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని జ్ఞానాన్ని సంపాదించుకొని ప్రభుత్వ రంగాలలో ఆత్యున్నత స్థాయికి ప్రవేట్ రంగాలలో కూడా అత్యంత స్థాయికి ఎదగాలి అప్పుడే నీ తల్లిదండ్రులకు మీ గురువులకు మీ ఊరుకి గర్వంగా ఉంటుందని అని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వీరన్న, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంటన్న, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచు యాకోబు, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఎంపిటిసి రాజు, విద్య కమిటి చైర్మన్‌ప్రహాల్లాద రావు, ఎంపిటిసి రాజు, విద్య కమిటి చైర్మన్‌లు సిద్దు నర్సింహులు, తిమ్మప్ప, తెరాస పార్టీ నాయకులు సీతారాం రెడ్డి, రమేష్ నాయుడు, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నరేందర్ మధు, చంద్రశేఖర్ రెడ్డి, రాముడు, కురుమన్న, ప్రభాకర్ ప్రవీణ్, పరుశురాముడు, పూర్వ విద్యార్థుల బృందం, మండల విద్యాధికారి ప్రధానోప్యాయులు, ఉపాధ్యాయ బృందం తెరాస పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## మహాసభల గోడపత్రికల విడుదల

- 14 నుండి 16వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు
- పలు తీర్మానాల ఆమోదం, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్త భవిష్యత్ పోరాటాల రూపకల్పనకు వేదిక కానున్న మహాసభలు

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ విద్యార్థి పోరాటాలకు కార్యాచరణ రూపొందించుటకు ఈనెల 14,15,16 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది తెలిపారు. మహాసభల గోడపత్రికను వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలు, యూనివర్సిటీల నుండి 5,12,684 మంది విద్యార్థుల సభ్యత్వానికి ప్రతినిధ్యం వహిస్తున్న ఎంపిక చేసిన 800 మంది ప్రతినిధులు మహాసభలలో పాల్గొని 3రోజులు తెలంగాణ విద్యారంగం గురించి చర్చించనున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైతుందని కనీసం విద్యా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా విద్యార్థుల సమస్యలు పరిష్కాం చేయకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2015లో పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలు మాత్రమే నేటికి అమలు చేస్తూ రోజుకి ఒక్కో విద్యార్థికి రూ.36 కేటాయింపు చేస్తున్నారని పెరిగిన ధరలతో ఈమెస్ చార్జీలు ఎలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నెలకు 100 రూ.బాలురకు, 150 రూ. బాలికలకు సబ్బులు, షాంపులకు, హెయిర్ ఆయిల్ కోసం ఇస్తున్న కాస్మోటిక్ ఎలా సరిపోతాయని ఈ అంశాలను మహాసభలో చర్చించి కార్యాచరణ రూపొందింస్తామని అన్నారు. అలాగే దేశంలో నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ వర్గాలకు అప్పజెప్పి ప్రభుత్వం విద్యారంగాన్ని ధ్వంసం చేయాలనీ మోదీ ప్రభుత్వం ఈ విద్యావిధానం తీసుకొని వచ్చిందని విద్యరంగాన్ని కేంద్రీకరణ పెంచే ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని, దేశ వ్యాప్తంగా రద్దుకై జరిగే పోరాటానికి అనుబంధంగా రాష్ట్రం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలో గురుకులాలు, కేజీబీవీ లు అద్దె భవనాలలో నడుస్తున్నాయని సరైన సౌకర్యాలను కల్పించకపోవడం ఫలితంగా ఫుడ్ పాయిజన్, అనారోగ్య సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలం లోనే గురుకులాలలో ఎలు కలు కొరకడం, ఫుడ్ పాయిజన్, కరెంట్ షాక్ లాంటి సమస్యలతో 09 మంది విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయారని అయినా ప్రభుత్వం ఎక్కడ స్పందించి సహకారాన్ని అందించలేదని వారు తెలిపారు. రాష్ట్రంలో గత 3 సంవత్సరాల నుండి రూ.3720 కోట్లు పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ అలాగే స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయని వాటిని కూడా తక్షణమే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 24000 వేల టీచర్ పోసుటలు భర్తీ, లెక్చరర్, ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్‌టీచింగ్ స్టాఫ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా డొనేషన్‌ల పేరుతో లక్షల రూపాయలు వసూళ్లు చేస్తూ కృత్రిమంగా ఇంజనీరింగ్ కళాశాలల సీట్లు కొరత సృషించి లక్షల రూపాయల డొనేషన్‌లు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోని ఫీజు రియంత్రణ చేయాలన్నారు. ప్రైవేటన, కార్పోరేట్ ఫీజులు నియంత్రణకై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలను ప్రధానంగా మహాసభలో చర్చించి తీర్మానాలు రూపొందించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు అజయ్, మల్లేష్, రాజశేఖర్, శ్రీకాంత్, సాయి, అశోక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

## లయన్స్ క్లబ్ గవర్నర్ జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న దృశ్యం



ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ జూలూరు రఘు పిఎంజెఎఫ్ జన్మదిన వేడుకలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అధ్యక్షుడు సుగురు జైపాల్‌రెడ్డి తెలిపారు. గవర్నర్ జన్మదినం పురస్కరించుకుని ఒకేరోజు రికార్డు స్థాయిలో ఆరు కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. గవర్నర్ జూలూరి రఘు జన్మదినం సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ప్రోగ్రాం చైర్మన్ కర్నిస్వామి సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రోగ్రాం చైర్మన్ చంద్రకాంత్‌గౌడ్, చైన్మన్ బసవరాజ్ సహకారంతో ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. అక్కడే ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సెక్రెటరీ టివి చారి సహకారంతో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు ప్రోగ్రాం చైర్మన్ శంకర్ సహాయంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందించేందుకు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చైల్డ్‌హుడ్ క్యాన్సర్ అవేర్నెస్ సందర్భంగా బాలింతలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ప్రోగ్రాం చైర్మన్ అక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్మికులకు ఉచిత డయాబెటిస్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎంజెఎఫ్ డా. శ్రీరామ్, అనుకొండ శ్రీనివాస్ పిఎంజెఎఫ్, సీనియర్ సభ్యులు బి. కొండయ్య, రాజు ఆశిరెడ్డి, నాగప్ప, ఎంఆర్ రామచంద్రప్ప, సత్యఆంజనేయులు, కట్ట వెంకటేష్, నాగరాజు, పృథ్విరాజ్, మామిళ్ల, అంజన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి మట్టిఇల్లు పై కప్పు కూలి భార్యాభర్తలు మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, ఆర్డీఓ
- రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**తెల్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** భారీ వర్షానికి మట్టిఇల్లు కూలి భార్యాభర్తలు మృతి చెందిన సంఘ టన తెల్కపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వి. ప్రదీప్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు బోగరాజు (64) అతని భార్య భోగరాజు వెంకటమ్మ (61) ఆదివారం అర్ధరాత్రి నిద్రి స్తున్న సమయంలో ఒక్కసారిగా మట్టిఇల్లు పైకప్పు కూలి మట్టి లో కూరుకుపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎస్సై ప్రదీప్‌కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మట్టి తొలగింపు సహాయ చర్యలు చేపట్టగా భార్యాభర్తలు మృతి చెంది విగత జీవులుగా మారినట్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగార య్య, నాగర్ కర్నూల్ ఆర్డీఓ నాగలక్ష్మిలు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాలపై పుష్పగుచ్చాలు ఉంచి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ. 15 వేల ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ తబితారాణి, ఎంపిటిసి విజయలక్ష్మి, ఉపసర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమరుడైన విఆర్‌ఎకు మద్దతుగా నల్ల బాడ్జీలతో నిరసన

**దేవరకద్ర, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** విఆర్‌ఎల సమ్మె నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా 41వ రోజు నాగిరెడ్డిపల్లి మండలం బొల్లారం విఆర్‌ఎ అశోక్ గత సమ్మెలో భాగంగా 41 వరోజు వరకు చురుకుగా పాల్గొని పేస్కేల్ జిఓ రాలేదనే మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో అమరుడైన అశోక్ ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారం విఆర్‌ఎలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవరకద్ర మండల విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్య చేసుకున్న విఆర్‌ఎ అశోక్ (ఫైల్)



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న విఆర్‌ఎలు

## తొలగించిన స్థానంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

### - బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారపోగు సుబ్రమణ్యం

**వనపర్తి టౌన్,సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దళిత సంఘాలకు, రాజకీయ పార్టీలకు, అంబేద్కర్ వాదులకు గాని సమాచారం లేకుండా రోడ్డు విస్తరణలో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా విగ్రహం తొలగించడం గర్హనీయమని, కేవలం మంత్రి పేరు శిలాఫలకంలో చేర్చుటకై విగ్రహాన్ని తొలగించడం దళితులను అవమానించడమేనని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ద్వారపోగు సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. తాళ్లచెరువు అభివృద్ధి పేరుతో అక్కడ ఉన్నటువంటి దళితుల సమాధులను కూల్చి ఎస్ఎన్ఆర్ మార్గ్ గా రాయించుకున్నారని, పట్టణంలో మాజీ శాసనసభ్యులు డా.బాలకృష్ణయ్య విగ్రహం కమాన్ చౌరస్తాలో ఉండగా కేవలం పేరును శిలాఫలకంపై చేర్చుకోవడం కోసం ఏరియా ఆసుపత్రిలో బాలకృష్ణ విగ్రహం అదనంగా ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. అయ్యా మంత్రి ప్రజల గుండెల్లో మీ పేరు చిరస్థాయిగా ఉండేవిధంగా ప్రజలకు చేరువయే విధంగా పనులు చేయండి కానీ దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. దళితులకు, అంబేద్కర్ వాదులకు క్షమాపణ చెప్పాలని అదేవిధంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహేబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం రోడ్డు మధ్యలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



## రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు కృతజ్ఞతలు

### - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎంపీ డా.కె.లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా అధ్యక్షుడు డా.రాజవర్ధన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, జిల్లా కోర్ కమిటీ సభ్యులకు సీనియర్ నాయకులకు హృదయపూర్వకం ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో నమ్మకంతో నాపై ఉంచిత గురుతర బాద్యతకు న్యాయం చేస్తానని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో క్షేత్రస్థాయిలో పార్టీని బలపరచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గా నియమితులైన జింకల కృష్ణయ్య తెలిపారు.



## కానిస్టేబుల్ పరీక్షలో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలి

### - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** పోలీస్ రిక్రూట్‌మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 28న నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో తప్పుగా వచ్చిన పదమూడు ప్రశ్నలకు మార్కులు కలపాలని రిజర్వేషన్లు అమలు చేయాలని, రోస్టర్ పద్దతిని పాటించాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానిస్టేబుల్ పరీక్ష నిర్వహణ గతంలో జెఎన్‌టియుకు ఇచ్చారని, ప్రశ్నలలో ఎలాంటి తప్పులు రాలేదని, ఇప్పుడు మాత్రం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించడం వల్లే పదమూడు తప్పుడు ప్రశ్నలు వచ్చాయని, రాష్ట్రంలో కానిస్టేబుల్ కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. ప్రభుత్వం మాత్రం ఐదు తప్పులు జరిగాయని చెబుతుందని, ఇది పూర్తిగా అబద్దమని, పదమూడు ప్రశ్నలు తప్పుగా వచ్చాయని, అనుబవజ్ఞులైన విద్యావంతులు చెబుతున్నారని వారు గుర్తు చేశారు. తప్పుగా వచ్చిన ప్రశ్నలన్నింటికి మార్కులను కలపాలని, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ పదహారు ప్రకారం విద్యా,ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ పాటించాలని నిబంధన చెబుతున్నప్పటికి కానిస్టేబుల్ పరీక్షలో రిజర్వేషన్లు, రోస్టర్ విధానాన్ని పాటించకపోవడం విడ్డూరంగా ఉందని, రిజర్వేషన్లు రోస్టర్ విధానాన్ని పాటించాలని, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వాకం వల్లే తప్పులు జరిగాయని దాని చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.



## వాగులో పడి వ్యక్తి గల్లంతు..



గల్లంతైన వ్యక్తి కోసం వాగులో వెతుకుతున్న పోలీసులు

**ఖిల్లాఘనపురం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భర్త వెంకటయ్య (49)అనే వ్యక్తి సోమవారం ఉదయం అప్పారెడ్డిపల్లి గ్రామ వాగులో పడి గల్లంతైనట్లు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే అప్పారెడ్డిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సోమవారం సాయంత్రం నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేశారు. గ్రామ ఆచారం ప్రకారం నిమజ్జనం రోజు ఉదయం గ్రామ శివారు ప్రాంతంలో వాగు సమీపంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం నిమజ్జనం ఏర్పాటు చేసేవారు అప్పారెడ్డిపల్లి గ్రామ వినాయక నిమజ్జనం కోసం ముందస్తుగా ఆలయ సమీపంలో పూజలు చేయడానికి వెళ్లే సమయంలో వాగులో భారీ వరద నీటిలో గల్లంతైన వ్యక్తి వెంకటయ్య దిగడంతో ప్రవాహంలో కొట్టుకుపోయాడు 11 ఫీట్ల పైగా లోతు ఉన్న వాగులో దిగడంతో ప్రమాదం చోటుచేసుకుంది భక్తులు పూజ ముగించుకొని వాగు ఒడ్డు నుండి గమ్యస్థానాలకు చేరారు. చెక్ డ్యాం ప్రాంతంలో మునిగిన వ్యక్తి కోసం వనపర్తి నుంచి వచ్చిన ఫైర్ సిబ్బంది ఆ గ్రామంలోని ఈతగాళ్లు పోలీస్ సిబ్బంది సాయంత్రం వరకు వెతికిన ప్రయోజనం లేకుండా పోయింది. అనంతరం వాగులో వలలు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## భారీ వర్షాలతో పొంగిన వాగులు మునగాలలో వరి పంట పొలాలు నీట మునక

**ఇటిక్యాల సెప్టెంబర్2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు మునగాల గ్రామ సమీపంలో ఉన్న పది రైతులకు సంబందించిన వరి పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. అలాగే పత్తి పంటపొలాలు సైతం వరద నీటిలో మునిగి పోయాయి. వందలాది ఎకరాలు భారీ వర్షాలకు పంటలు దెబ్బతినడంతో పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. రెండు నెలల పంటలు చేతికి వస్తున్న సమయంలో భారీ వర్షాలకు నీటి పాలు కాడంతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. రెండు నెలల పంటలు చేతికి వస్తున్న సమయంలో భారీ వర్షాలకు నీటి పాలు కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అదేవిధంగా ఉదండాపురం గ్రామ పెద్దవాగు బ్రిడ్జి పై వరద నీరు ఉదృత్తంగా ప్రవహిస్తుండడంతో వావిలాల నుండి గద్వాలకు వచ్చే ఆర్టీసి బస్సు వాగు బ్రిడ్జి దాటలేక నిలిచిపోయింది. అలాగే మరిన్ని పంటపొలాలు నీటిలో మునిగి పోయే అవకాశం కూడా లేకపోలేదు. వాతవారణ శాఖ ఆదేశాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.


మునగాల గ్రామ సమీపంలో భారీ వర్షాలతో నీట మునిగిన పంటలు

## లక్ష్మి డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

### - మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్

**దేవరకద్ర, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం రైల్వే ట్రాక్ పక్కన లక్ష్మి డయాగ్నోస్టిక్ నూతన సెంటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ల్యాబ్ నిర్వాహకులు రాజు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ల్యాబ్‌లో ఉన్న ఎక్స్ రే మిషన్ గురించి నిర్వాహకులు వివరిస్తూ ఇంతకు ముందు ఎమర్జెన్సీ ఎమ్మారై ఎముకలకు సంబంధించి స్కానింగ్‌లు తీసుకోవాలంటే మహబూబ్‌నగర్ వెళ్లాల్సిందేనని ఇప్పుడు మన దేవరకద్రలోనే అందుబాటులోనే ఉందని వివరించారు. కార్యక్రమంలో తెరాస యువ నాయకులు శల్మారెడ్డి, శివానంద్, అంబేద్కర్ సదానంద్ ఎల్లస్వామి, డి. బాలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### -జడ్పీ చైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం వివిధ అంశాలపై జరిగిన ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. జడ్పీ చైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య అధ్యక్షన జరిగిన రెండవస్థాయి సంఘం గ్రామీణాభివృద్ధి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలలో హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను ముఖ్యంగా జంతువుల నుండి మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. అధికారులు ఈ దిశగా సాగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, జడ్పీటిసిలు గౌరమ్మ, హరిచరణ్‌రెడ్డి, రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్

## నాణ్యమైన బోధన అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ధాలి

**వెల్దండ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా సెక్టోరల్ అధికారి జీ.వెంకటరమణ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి కళాశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. కళాశాలలో అధ్యాపకులతో సమావేశం నిర్వహించి అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధికంగా అడ్మిషన్లు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, అధ్యాపకులు విజయలక్ష్మి, ప్రవీణ, శివప్రసాద్, వీణ, రమేష్, సుమలత, అంజమ్మ, తిరుపతయ్యతో పాటు తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా సెక్టోరల్ అధికారి జీ.వెంకటరమణ

## గణనాథులకు ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల శివశక్తి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మంటపంలో కందికొం డ గీత, శ్రీనివాస్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నివేదించిన ప్రత్యేక తీర్థ, ప్రసా దాలను భక్తులకు పంపిణీ చేశారు. వివిధ కాలనీలలో గల మహిళలు, కుటుంబాలు ఐక్యత ఏర్పాటుకు గణేష్ మండపాలు దోహదపడు తాయని అన్నారు. స్వామివారిని తొమ్మిది రోజులపాటు శక్తికొలది భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలను కందికొండ గీత ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, కుటుంబ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## స్వచ్ఛతపై దృష్టి సారించాలి

### - జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

**జడ్చర్ల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** గురుకులాల్లో స్వచ్ఛత పట్ల దృష్టి సారించాలని జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డతండా వద్ద కొనసాగు తున్న బాలానగర్ బాలుర గురుకుల పాఠశాల లో సోమవారం ఆయన స్వచ్ఛ గురుకుల పాఠశాల వారోత్స వాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 5 నుండి 11వ తేదీ వరకు 7 రోజులపాటు కొనసాగే స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వారం రోజులపాటు పాఠశాల చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం వంటగదిని, వంటకు ఉపయోగించే కూరగాయలను పరిశీలించారు. వంట పనివారు శుభ్రంగా ఉండి వంటచేసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిప్రకాష్, మాజీ ఎంపిపి వెంకటయ్య, పార్టీ కార్యదర్శి గిరియాదవ్, యువత అధ్యక్షులు వీరేశ్, ఉపసర్పంచ్ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మణ్ పాల్గొన్నారు.


విద్యార్థులలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్

## వైద్య విద్యార్థినికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

### - ప్రముఖ సామాజికవేత్త దండు వెంకటేష్

**చిన్నచింతకుంట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దండు వెంకటేష్ తన గురువు అయిన మహ్మద్ బషీర్ అహ్మద్ కల్వాల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న చిన్నకుంట మండలం నెల్లికొండి గ్రామంలో ఘనంగా సన్మానించారు. వారి సూచనల మేరకు దేవరకద్ర నియోజకవర్గం, అడ్డాకుల మండలం, రాచాల గ్రామానికి చెందిన వడ్ల సురేంద్రచారి కుమార్తె వడ్ల లిచిత వైద్య విద్యార్థిని నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థిని చదువు కోసం దేవరకద్ర నియోజకవర్గ ప్రముఖ సామాజికవేత్త దండు వెంకటేశ్వర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి తక్షణ సహాయంగా రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో ఖార్గన మహేందర్, పి. బాబు, దండు శ్రీనివాస్, దండు రామదాసు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.


ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే గురువులను తల్లిదండ్రుల తర్వాత స్థానం ఇచ్చి పూజిస్తాం

### - కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** అజ్ఞానుల నుండి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే గురువులను తల్లిదండ్రుల తర్వాత స్థానం ఇచ్చి పూజిస్తామని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం స్థానిక సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవగా స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సభాధ్యక్షులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని ఉపాధ్యాయులు కష్టపడి చదివించి పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను 16వ స్థానంలో నిలిపినందున వారిని ప్రోత్సహిస్తూ ప్రతి పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి నేడు సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. మరికొంత కష్టపడి ఉంటే జిల్లా మొదటి 5 స్థానాల్లో నిలిచేదన్నారు. పిల్లల్లో భయాన్ని తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని బాలసభ అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో ప్రతి విద్యార్థిని భాగస్వాములను చేయాలని, విద్యార్థులకు వారికి ఇష్టమైన సబ్జెక్టును ఇచ్చి నేర్చుకుని వచ్చి బాల సభలో మాట్లాడి వివరించే విధంగా చూడాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు, వారి తల్లిదండ్రులకు చేరవయ్యేందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. వచ్చే సంవత్సరం ఆయా సబ్జెక్టుల వారిగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించడం జరుగుతుందన్నారు. నేడు జిల్లాలోని 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అర్హులుగా భావించి 570 మంది ఉత్తమ ఎస్‌జిటి ఉపాధ్యాయులను, ప్రతి ఉన్నత పాఠశాల నుండి ఒక ఉత్తమ ఉపాధ్యాయుడిని, కెజిబివి, ఆశ్రమ పాఠశాల నుండి ఒకరు చొప్పున మొత్తం 840 మంది ఉపాధ్యాయులను గుర్తించి సన్మానం చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఎంతగానో ప్రేమించి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ చూపిన అడుగుజాడల్లో నడవాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులని వారి అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానులుగా సమాజ సేవకు దోహదపడే విధంగా తీర్చిదిద్దుతున్నందుకు తల్లిదండ్రుల తర్వాత 3వ స్థానం గురువుకు ఇచ్చి 4వ స్థానం దేవునికి ఇచ్చారని అన్నారు. సమాజంలో మార్పులు, విద్య, నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. తనవంతుగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలను కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్ది పేద విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను విద్యా హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తానని ఇప్పటికే మెడికల్ కళాశాల నిర్మితమై వచ్చే నెలలో 150 మెడికల్ విద్యార్థులతో మొదటి బ్యాచ్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్, పిజి కళాశాలలను సైతం జిల్లాలో నెలకొల్పే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అదనపు కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వం లేదా స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే సహకారంతోనే కాకుండా తమ సొంత తెలివితేటలు కొంత ఆర్థికంగా ఖర్చుచేసి విద్యార్థులకు ఉత్తమ సౌకర్యాలు, ఉత్తమ విద్యను, నైతిక విలువలను ఇస్తున్నారని ఉపాధ్యాయులను కొనియాడారు. అందుకు నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల ప్రభుత్వ పాఠశాలను ఉదాహరణగా పేర్కొన్నారు. పిల్లలో ఉన్న స్టేజ్ భయాన్ని తొలగించాలని, వాళ్లను మాట్లాడనివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పి. పద్మావతి, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్, కల్వకుర్తి జడ్పీటిసి భరత్‌ప్రసాద్, డీఈఓ గోవిందరాజులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సైతం మాట్లాడి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, నాగర్‌కర్నూల్ జడ్పీటిసి శ్రీశైలం, పదర జడ్పీటిసి రాంబాబు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సెక్టోరియల్ ఆఫీసర్ సూర్యచైతన్య, సతీష్‌కుమార్, వెంకటయ్య, సైన్స్ ఆఫీసర్ కృష్ణరెడ్డి, ఎస్‌జిఎఫ్ ప్రసాద్‌గౌడ్, వెంకటేశ్వర్లు శెట్టి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 25 వేల మంది ఏజెంట్లతో ఐఆర్డిఎఐ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సింగారం శ్రీనివాస్

**జడ్చర్ల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం కలిసి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో కుమ్మక్కయ్యాయని జీవిత భీమా రంగంలో రారాజుగా వెలుగొందుతున్న లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా సంస్థను నిర్వీర్యం చేయాలని చూడడం విడ్డూరంగా ఉందని, ఎల్ఐసిని నిర్వీర్యం చేయాలని చేపడుతున్న చర్యలను వెంటనే మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెబుతామని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సింగారం శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం జడ్చర్ల ఎల్ఐసి కార్యాలయం ముందు లియాఫి ఆధ్వర్యంలో ఏజెంట్లు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి సింగారం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారుల శ్రేయస్సు కోసం, ఏజెంట్ల హక్కుల సాధన కోసం ఆగస్టు 31వ తేదీ అర్ధరాత్రి నుంచి నిరసన కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తున్నామని, ఆరోజు నుండి ప్రతిరోజు భారతదేశమంతటా ప్రతి ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఏజెంట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా ఎల్ఐసి పాలసీల ప్రీమియంలపై వసూలు చేస్తున్న జీఎస్టీ వల్ల పాలసీదారులకు అధిక భారం పడుతుందని, అందువల్ల ప్రీమియంలపై అదనంగా వసూలు చేస్తున్న జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని, పాలసీలపై బోనస్ పెంచాలని, పాలసీలపై ఇస్తున్న ్ణ రుణంపై వడ్డీ శాతాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఐఆర్ ్డఎఐ చైర్మన్‌ను తమ డిమాండ్ల పరిష్కారం కోసం వినతి పత్రం ఇస్తామని, అందుకు ఐఆర్డిఏఐ చైర్మన్ సానుకూలంగా స్పందించకపోతే 25 వేల మంది ఏజెంట్లతో ఐఆర్డిఏఐ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏజెంట్లు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని డివిజన్ కార్యాలయం ముందు నిర్వహించే ఛలో డివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లియాఫి నాయకులు రంగరాములు, నళినికాంత్, లక్ష్మయ్య, శ్రీహరిగౌడ్, భానుప్రకాష్, శోభన్‌బాబు, జయేందర్‌గౌడ్, మజార్ అహ్మద్, రాజుగౌడ్, వెంకటయ్య, బాలరాజు, చంద్రశేఖర్ గౌడ్, సాయిరెడ్డి, మోహన్‌రెడ్డి, సురేష్‌గౌడ్, యాదిలాల్‌జీ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సింగారం శ్రీనివాస్

## దైవనామస్మరణంతో జీవితం ధన్యం

### - ఆలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రూ.5 లక్షలు, గోళి శ్రీనివాస్‌రెడ్డి రూ.1లక్ష విరాళం

**వెల్దండ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** దైవనామస్మరణతో జీవితం ధన్యమవుతోందని, ప్రతి ఒక్కరు ఉన్న దాంట్లో కొంతైన సమాజానికి, పేద ప్రజలతో పాటు పలు మంచి కార్యక్రమాలకు ఖర్చు పెడితే జీవితం ధన్యమవుతోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం లో మండల స్థాయి భజన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. భజనపరులు ఆలాపించిన గీతాలు పలువురిని మంత్రము గ్ధులను చేసింది. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భజన పరుల విజేతలకు బహుతులను ప్రధానం చేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నతంగా జీవించడానికి ఎంతో కృషి చేస్తారని, మనం చేసే మంచి పనులే మనల్ని చిరస్థాయిగా నిలుపుతాయన్నారు. దేవాలయాలా భివృద్ధికి గాను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రూ.5 లక్షలు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి రూ.1లక్ష విరాళం, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ రూ.25వేలు, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్ రూ.25వేలు, రైతు సమన్వయ సభ్యులు నారాయణనాయక్ రూ.10116లు గా విరాళాలు అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, రమేష్‌నాయక్, క్యాసరపు వెంకటయ్య, మల్లయ్య, కృష్ణారెడ్డి, అన్నదానం కృష్ణయ్య, వెంకటేష్, రాజు, చంద్రశేఖర్, కొండలుతో పాటు తదితరులు ఉన్నారు.


విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి..

**పెబ్బేరు, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి అన్నారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశంతో ఓటు హక్కు అవగాహన సదస్సు మరియు ఓటరు గుర్తింపు కార్డులను ఆధార్ కార్డులను అనుసంధానం చేసే ప్రక్రియ గురించి సోమవారం పెబ్బేరు పట్టణ పరిధిలోని 8వ వార్డులో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయినాథ్ మాట్లడుతూ కుల, మత, ధనిక, పేద అనే తేడా లేకుండా డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు అందించినోటు అనే సమాన హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెబ్బేరు పట్టణ పరిధిలోని అన్ని వార్డులలోని ప్రజలకు ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలని అలాగే ఓటరు కార్డుకు ఆధార్ కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాన్‌కృపాకర్, 8వ వార్డు కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భారతిగౌడ్, మున్సిపల్ అధికారులు గణేష్ బాబు, రాశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రాధ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఎల్ఐసీ పాలసీదారులపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలి

### - లియాఫీ ఆధ్వర్యంలో నిరసన

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** ఎల్ఐసీ పాలసీ వినియోగదారులపై పడుతున్న జీఎస్టీ భారాన్ని తగ్గించాలని కోరుతూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా వనపర్తి బ్రాంచ్ లియాఫీ అధ్యక్షుడు మన్నెం ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఎలాంటి లావాదేవీలు జరపకుండా ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. పాలసీదారులు తీసుకున్న రుణాలపై ఉన్న వడ్డీని తగ్గించి, జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఏజెంట్లను కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మనెప్ప, లియాపి వనపర్తి డివిజన్ అధ్యక్షుడు మన్నెం, డివిజన్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, లియాపి కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నరసింహ స్వామి, గౌనవ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఇందిరా మన్నెం, ఎన్ఎస్‌యు నాయకులు నరసింహ్మా, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు రాందాసు, మధుసూదన్, శ్యామ్ బాబు, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, గోవిందు నాయక్, రమణ రావు, నాగేష్, శివకుమార్, ఎల్ఐసీ ఏజెంట్లు దుర్గమ్మ, ఆర్‌జె ప్రభాకర్, సాయిరెడ్డి, నిరంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణయ్యశెట్టి, జి.రాముడు, సురేష్, సూర్య నాయక్, పెద్దయ్య గౌడ్, భగవంతు, మంత్రాలు, రాజేశ్వర్, మిద్దె విష్ణు, మందడి చిరంజీవి, ఖతాల్ మియా, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఏజెంట్లు

## గోపాల్‌పేటలో భారీ వర్షం..

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలంలో సోమవారం తెల్లవారుజామున 3,4 గంటల సమయంలో భారీ గా వర్షం కురిసింది. దీంతో చెరువులు, కుంటలు నిండిపోయాయి. దాదాపు 11 మి.మీ వర్షపాతం నమోదైంది. గోపాల్‌పేట గ్రామ శివారులో ఉన్న బిజెనిపల్లి వైపు ఆర్ఎన్‌బి రోడ్డు పై కొత్తగా నిర్మాణం చేపడుతున్న బ్రిడ్జి దగ్గర లారీ కిందకి దిగబడి కుంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వనపర్తి నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులు గోపాల్‌పేటకు రాకుండా వనపర్తి నుండి చిట్యాల రోడ్డు బుద్దారం మీదుగా హైదరాబాద్ నాగర్‌కర్నూల్ కు వెళ్లిపోయాయి. మండల కేంద్రంలోని అయొధ్యనగర్ కాలనీ భారీ వర్షం మూలాన వర్షపు నీటిలోనే కాలనీ మొత్తం ఉండిపోయింది. ఆర్ఎన్‌బి రోడ్డు ఎక్కి నీరు ప్రవహించింది. మండల పరిధిలోని పొల్కెపాడు గ్రామ శివారులో వాగులో ఒక వ్యక్తి మోటర్ సైకిల్ పై వెళ్తు ప్రమాదవశాత్తు కొట్టుకపోగా నీటిలో ఉన్న చెట్టును పట్టుకొని బయటకి వచ్చి ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. వర్షాకాలం ప్రారంభ సమయంలో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించడం మూలాన ఈ పరిణామం సంభవించిందని పలువురు చర్చించుకుంటున్నారు.


నీటిలో మునిగిన అయోధ్యనగరం కాలనీ

## వనపర్తి జిల్లా కోర్ కమిటీ సమావేశం

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** సోమవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వనపర్తి జిల్లా కోర్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో బీజేపీ బలపడడానికి ప్రణాళికలు, సూచనలు జాతీ బీజేపీ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ డీకే అరుణ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ప్రేమేందర్ రెడ్డి, ప్రదీప్, బీజేపీ కోశాధికారి శాంత కుమార్, వనపర్తి జిల్లా కోర్ కమిటీ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, బి.కృష్ణ, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మాధవ రెడ్డి, రామన్ గౌడ్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో పాల్గొన్న జాతీయ బీజేపీ ప్రధాన క్యాదర్శి తరుణ్ చుగ్

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**వెల్దండ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాసయ్య, బాణావత్ కుటుంబాలకు అండగా ఉంటానని గ్రామ సర్పంచ్ అంజ్యానాయక్ పేర్కొన్నారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కృష్ణ, నర్సింహ్మా, ఆంజనేయులు, శ్రీను, రవి, చిరంజీవి, భుజంగం, శ్రీను, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్

## ప్రజావాణిలో 9 ఫిర్యాదులు

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 9 మంది పిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ కె. మనోహర్ స వ్యయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. చేపల చెరువుకు సంబంధించి ఇరువర్గాల మధ్య భూ తగాది సంబంధిత గొడవలు, పంటను ధ్వంసం చేసిన వారి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

## పోషక లోపాన్ని అధిగమిస్తేనే ప్రయోజనం

### - పోషకమాసం కార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి

**లింగాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** పోషకాహార లోపాన్ని అధిగమిస్తేనే ప్రయోజనం కలుగుతుందని అందుకోసం ప్రజలలో చైతన్యం తీసుకుని రావలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ గీతాంజలి అన్నారు. పోషకమాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు సోమవారం పోషకాహార లోపాన్ని నివారించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన పోషకాలు ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు తాము తీసుకునే ఆహారంలో సమతుల్యత పాటించినప్పుడే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని అన్నారు. గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు, పిల్లలో పోషకాహార లోపం లేకుండా ఎప్పటికప్పుడు వారిని పరీక్షిస్తూ తగు జాగ్రత్తలు, సూచనలు ఇస్తూ పోషక లోపాన్ని అధిగమించాలని అంగన్‌వాడి టీచర్లకు సూచించారు. ఆరోగ్యం పట్ల మహిళలకు చైతన్యం, పిల్లలో మానసిక వికాసాన్ని అందిస్తున్న అంగన్‌వాడి కేంద్రాల బలోపేతం కోసం పని చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఎంపిఓ కర్ణానాయక్, ఎఓ నాగార్జునరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ ముబీనాబేగం పాల్గొన్నారు.


05ఎంబిఎన్ఆర్ 23: పోషక లోపాన్ని అధిగమిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

